




# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)








Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 71 | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## ఏకాంతంగా ఉన్న జంటలే టార్గెట్..

## వీడియోలతో ఏఎస్ఐ అరాచకాలు..!





**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే కీచకులుగా మారితే ఇక సామాన్యులకు దిక్కెవరు?. అచ్చం ఇలాంటి ఘటనే ఏపీలో కలకలం రేపుతోంది. ఏకాంతంగా ఉన్న ప్రేమికుల జంటలను ఫోన్?లో వీడియోలు తీసి వాటిని చూపించి బెదిరించడంతో పాటు తన కోరికలు తీర్చాలని వేధిస్తున్న ఓ ఏఎస్సై నిర్వాకం బట్టబయలైంది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పోలీసులే సాగిస్తున్న ఈ తతంగం ఇప్పుడు ఎస్పీ వరకు చేరడంతో దీనిపై పోలీస్ శాఖ విచారణకు ఆదేశించింది.

డబ్బుతో ఆగని దాహం.. కోరిక తీర్చాలంటూ..

మాచర్ల నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలకు, ప్రశాంతంగా ఉండే ప్రదేశాలకు కళాశాల విద్యార్థులు, ప్రేమికులు వస్తుంటారు. దీనినే ఆ ఏఎస్సై తన సంపాదన మార్గంగా మార్చుకున్నాడు. ఇక్కడికి వచ్చిన యువతీ యువకులు ఎవరైనా ఏకాంతంగా ఉన్నట్లు గమనిస్తే వారిని సదరు ఏఎస్సై వీడియోలు తీయించి, స్టేషన్‌కు పదండంటూ బెదిరింపులకు పాల్పడి నగదు వసూలు చేస్తున్నాడు.

## మీడియా రంగంలోకి విజయసాయి రెడ్డి

### త్వరలో మూడు భాషల్లో న్యూస్ ప్లాట్‌ఫామ్




**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే ఆయన మీడియా రంగంలోకి అడుగుపెడుతున్నట్లు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా ప్రకటించి తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఓ డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించబోతున్నట్లుగా ఆయన వెల్లడించారు. అయితే, ఈ ప్లాట్‌ఫామ్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశాన్ని వివరిస్తూ విజయసాయి రెడ్డి తన ట్వీట్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించారు.తెలుగుతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా హిందీ, ఇంగ్లీష్ భాషల్లోనూ వార్తా కథనాలను అందించనున్నట్లుగా

## తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

### నేటి నుంచి 10 రోజుల పాటు భానుడి భగభగలు





**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఇప్పటికే పెరిగిన ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు వాతావరణ శాఖ పిడుగులాంటి వార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత మరింత పెరగడంతో పాటు ఏప్రిల్ 12 నుంచి ఏప్రిల్ 22 వరకు రాష్ట్రమంతటా తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఈ కాలంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# కాళేశ్వరానికి సీఎం రేవంత్ 'రిపేర్'

## వానాకాలానికి ముందే పనులు పూర్తి

- బ్యారేజీలకు తక్షణ మరమ్మతులు
- నిధులపై సీఎం హామీ
- 8 లక్షల ఎకరాలపై ప్రభావం
- ఎన్‌డిఎస్‌ఏ సూచనలు అమలు
- సాంకేతిక పరీక్షలు కీలకం
- ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం
- నిర్మాణ సంస్థలపై ఒత్తిడి
- కాంట్రాక్టర్లలో అనిశ్చితి
- ఇంజినీరింగ్ సవాళ్లు తీవ్రం
- పంప్ హౌస్ సమస్యలు పరిష్కారం



మిగతాది 2 లో..

**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేల కోట్ల రూపాయలు అప్పు చేసి మరీ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. తద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరందించడమే లక్ష్యంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల నిర్మాణానికి సిద్ధం అయితే.. అక్కడ నీటి లభ్యత లేదనే సాకుతో లొకేషన్‌ను కాళేశ్వరానికి మార్చారు. అయితే.. వేల కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ప్రాజెక్టులోని బ్యారేజీ పిల్లర్లు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుంగుబాటుకు గురైన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ప్రాజెక్టు నిరుపయోగంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టు అవకతవకలపై కమిషన్ వేసి విచారణ చేయించింది. ఈ క్రమంలో తాజాగా ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యారేజీలకు మరమ్మతు చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని మరమ్మతులు పూర్తి చేసి, అవసరమైన సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

మరమ్మతులు వేగవంతం..

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం తాజాగా సమీక్ష చేయడంతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతు పనులు వేగవంతంగా కానున్నాయి. ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు నీరు అందనుంది. అయితే.. ప్రాజెక్టు పడావు పడినప్పటి నుంచి సుమారు 8 లక్షల ఎకరాల వరకు సాగు పరిస్థితి ప్రశ్నార్థకమైంది. తాజాగా.. సీఎం ఆదేశాలతో నీటి సరఫరా పునరుద్ధరించే విషయం రైతాంగానికి కొంత ఊరటనిస్తోంది. అదేస్థాయిలో ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచించిన విధంగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తిచేసేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు. అటు నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్స్‌తో టీమ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

నిర్మాణ సంస్థల ఉద్దేశమేంటి..?..

కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీ స్థాయిలో సాంకేతిక మరమ్మతులు, నిర్మాణపరమైన బలపరిచే పనులు అవసరమవుతున్న నేపథ్యంలో చేపట్టేందుకు సంస్థలు ముందుకు వస్తాయా? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మిగిలింది.గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ఒత్తిడి, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతా భావం నెలకొంది. ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళ్లుగా మారాయి.

### జగిత్యాలలో ఈ నెల 20న

## కేసీఆర్ బహిరంగసభ

- బీఆర్ఎస్‌లో చేరనున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- మోతె రోడ్‌లో సభ స్థలాల పరిశీలన పూర్తి
- లక్ష మందితో సభ విజయవంతం లక్ష్యం



**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాజకీయాలు మళ్లీ హాట్ టాపిక్ గా మారాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ వీడడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జీవన్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగిత్యాలలో ఈ నెల 20 న సాయంత్రం 05 గంటలకు కెసిఆర్ బహిరంగసభ నిర్వహించనున్నారు. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొనున్నారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జిల్లా కేంద్రంలోని మోతె రోడ్ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సమాచారం. బహిరంగ సభ స్థలాలను మాజీమంత్రి జీవన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ నేతలు పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఎస్.కె.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజ్, మోతే రోడ్డు, కాలేజీ గ్రౌండ్ స్థలాలను పరిశీలించారు. జగిత్యాల లో కేసీఆర్ సభ స్థలాలను పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ రమణ, లోక్ బాపు రెడ్డి లు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. ఈ నెల 20 న జగిత్యాల మోతె రోడ్ లో కేసీఆర్ బహిరంగా సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసీఆర్ కోసం రావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సుమరు ఒక లక్ష మంది తో సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నా శేష జీవితంలో కేసీఆర్ తో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా.. మార్పు రావాలంటే కేసీఆర్ రావాలి రేవంత్ రెడ్డి పోవాలి.. రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని తెలిపారు.

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ఊహించని షాక్.. 6 నెలల జైలు శిక్ష




## ఇరాన్ కండీషన్లకు ఒప్పుకున్న అమెరికా




**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పశ్చిమాసియా లో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా కీలక అంతర్జాతీయ పరిణామం చోటుచేసుకుంది.ఇరాన్ పెట్టిన కఠిన నిబంధనలకు అమెరికా సానుకూలంగా స్పందించడంతో దౌత్యపరమైన చర్చలకు మార్గం సుగమమైంది.

# కాళేశ్వరానికి సీఎం రేవంత్ 'రిపేర్'..వానాకాలానికి ముందే పనులు పూర్తి



**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేల కోట్ల రూపాయలు అప్పు చేసి మరీ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. తద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరందించడమే లక్ష్యంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత–చేవెళ్ల నిర్మాణానికి సిద్ధం అయితే.. అక్కడ నీటి లభ్యత లేదనే సాకుతో లొకేషన్‌ను కాళేశ్వరానికి మార్చారు. అయితే.. వేల కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన ప్రాజెక్టులోని బ్యారేజీ పిల్లర్లు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుంగుబాటుకు గురైన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ప్రాజెక్టు నిరుపయోగంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టు అవకతవకలపై కమిషన్ వేసి విచారణ చేయించింది. ఈ క్రమంలో తాజాగా ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యారేజీలకు మరమ్మతు చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని మరమ్మతులు పూర్తి చేసి, అవసరమైన సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

మరమ్మతులు వేగవంతం..

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం తాజాగా సమీక్ష చేయడంతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతు పనులు వేగవంతంగా కానున్నాయి. ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు నీరు అందనుంది. అయితే.. ప్రాజెక్టు పడావు పడినప్పటి నుంచి సుమారు 8 లక్షల ఎకరాల వరకు సాగు పరిస్థితి ప్రశ్నార్థకమైంది. తాజాగా.. సీఎం ఆదేశాలతో నీటి సరఫరా పునరుద్ధరించే విషయం రైతాంగానికి కొంత ఊరటనిస్తోంది. అదేస్థాయిలో ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచించిన విధంగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తిచేసేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు. అటు నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్స్‌తో టీమ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

నిర్మాణ సంస్థల ఉద్దేశమేంటి..?..

కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీ స్థాయిలో సాంకేతిక మరమ్మతులు, నిర్మాణపరమైన బలపరిచే పనులు అవసరమవుతున్న నేపథ్యంలో చేపట్టేందుకు సంస్థలు ముందుకు వస్తాయా? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మిగిలింది. గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ఒత్తిడి, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతా భావం నెలకొంది. ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళ్లుగా మారాయి. అంతేకాకుండా.. వాటిని నిర్మించిన సంస్థలే వాటికి రిపేర్లు చేయాలని మొదటి నుంచీ ప్రభుత్వం చెబుతూ వస్తున్నది. అయితే.. ఈ ఆదేశాలకు మాత్రం నిర్మాణ సంస్థలు పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో మరోసారి వాటి వైఖరి మీదనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. కాగా నీటి సరఫరా పునరుద్ధరించకపోతే అధిక విస్తీర్ణంలో సాగు వ్యవస్థ సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది.

వానాకాలంలోపే సవాల్..

కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో సమయమే ప్రస్తుతం అతిపెద్ద సవాల్‌గా మారింది. వరదల సీజన్ వేగంగా దగ్గరపడుతున్న నేపథ్యంలో పరిమిత గడువులోనే విస్తృత స్థాయి మరమ్మతులు పూర్తి చేయాల్సిన పరిస్థితి అధికారుల ముందుంది. ఒకవైపు దెబ్బతిన్న బ్యారేజీలు, పంప్ హౌస్‌లో సాంకేతిక సమస్యలు, మరోవైపు క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులు.. ఈ రెండింటినీ సమాంతరంగా పూర్తి చేయడం పెద్ద పరీక్షగా మారింది. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజ్‌ని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఇంజినీర్లు చెబుతున్నారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వాల్సి ఉంది. ఇందుకోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాల్సి ఉంది. పనుల ప్రణాళిక, టెండర్లు, నిర్మాణ సంస్థల ఎంపిక, యంత్రాంగం సమీకరణ వంటి ప్రతి దశలో ఆలస్యం జరిగే అవకాశాలు ఉండటంతో గడువు మరింత కఠినంగా మారింది. అయితే.. నిధుల విషయంలోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని సీఎం భరోసా ఇవ్వడంతో పనులు సైతం చకచకా జరిగే అవకాశాలే కనిపిస్తున్నాయి.

# ఇరాన్ కండీషన్లకు ఒప్పుకున్న అమెరికా

**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పశ్చిమాసియా లో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా కీలక అంతర్జాతీయ పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ పెట్టిన కఠిన నిబంధనలకు అమెరికా సానుకూలంగా స్పందించడంతో దౌత్యపరమైన చర్చలకు మార్గం సుగమమైంది. ఇరు దేశాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడానికి ముందే ఇరాన్ పెట్టిన రెండు ప్రధాన డిమాండ్లకు అమెరికా అంగీకారం తెలిపినట్లు అంతర్జాతీయ దౌత్య వర్గాలు వెల్లడించాయి. లెబనాన్ సరిహద్దుల్లో తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి, ఉద్రిక్తతలను తగ్గించడం, అంతర్జాతీయ బ్యాంకుల్లో అమెరికా ఆంక్షల కారణంగా ఫ్రీజ్ అయిన ఇరాన్ ఆస్తులను వెంటనే విడుదల చేయాలని అమెరికా ఎదుట ప్రతిపాదనలు పెట్టారు. అయితే, ఈ రెండు కండీషన్లకు అమెరికా అంగీకరించడం పశ్చిమాసియాలో రాజకీయాల్లో ఒక భారీ మలుపుగా విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, ఇరాన్ ఆస్తుల విడుదల ద్వారా ఆ దేశానికి ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది. అదే సమయంలో లెబనాన్‌లో సీజ్‌ఫైర్ కుదరడం ఇజ్రాయెల్–హిజ్బుల్లా మధ్య యుద్ధ మేఘాలు తొలగిపోవడానికి దోహదపడనుంది. ఓ వైపు అమెరికాతో దౌత్యం నడుపుతూనే, ఇరాన్ తన పొరుగు దేశమైన పాకిస్థాన్ తో వ్యూహాత్మక చర్చలు జరుపుతోంది. శుక్రవారం అర్థరాత్రి ఇరాన్ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో సమావేశమైంది. ప్రాంతీయ భద్రత, సరిహద్దుల్లో ఉగ్రవాద నియంత్రణపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. అమెరికాతో జరగబోయే చర్చల నేపథ్యంలో పాక్ మధ్యవర్తిత్వం, మద్దతు కోరే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

## నేటి నుంచి 10 రోజుల పాటు భానుడి భగభగలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలో ఎండల ప్రభావం అత్యధికంగా ఉంటుందని, కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 44°C మార్కును కూడా దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

హైదరాబాద్‌లోనూ సెగలు

వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కూడా ఎండలు దంచికొట్టనున్నాయి. ఏప్రిల్ 12 నుంచి వరుసగా 10 రోజుల పాటు నగరంలో 40°C నుండి 41°C వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఉక్కపోతతో పాటు వడగాల్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. ఈ పది రోజుల వ్యవధిలో వర్షాలు కురిసే అవకాశం చాలా తక్కువగా ఉందని, అక్కడక్కడా చెదురుముదురు జల్లులు తప్ప పెద్దగా ఉపశమనం ఉండదని వాతావరణ నివేదిక స్పష్టం చేస్తోంది. తీవ్రమవుతున్న ఎండల దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తగినంత నీరు, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ఉహించని షాక్.. 6 నెలల జైలు శిక్ష




**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ఉహించని షాక్ తగిలింది. 10 సంవత్సరాల క్రితం కేసులో విశాఖ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఆయనకు జైలు శిక్ష విధిస్తూ శనివారం కీలక తీర్పు వెలువరించింది. సుమారు పదేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో ఆయనకు 6 నెలల జైలు శిక్షతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ వరలక్ష్మి తీర్పునిచ్చారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేపింది.

అసలు కేసు ఏమిటంటే?

2016 ఏప్రిల్ 17న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ సాధించాలనే డిమాండ్‌తో గుడివాడ అమర్నాథ్ విశాఖలోని జీవీఎంసీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం దగ్గర నిరసన దీక్ష చేపట్టారు. అయితే, ఆ సమయంలో ఆయన చేసిన దీక్షను ఆత్మహత్యాయత్నంగా పరిగణిస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై సుదీర్ఘ కాలంగా విచారణ సాగగా, తుది వాదనలు విన్న న్యాయస్థానం నేడు తీర్పును వెల్లడించింది. అయితే, ఈ తీర్పుపై గుడివాడ అమర్నాథ్ స్పందిస్తూ.. తాను ప్రజా సమస్యల కోసం పోరాటం చేశానని, న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేయనున్నట్లు తెలిపారు.

# మీడియా రంగంలోకి విజయసాయి రెడ్డి

## త్వరలో మూడు భాషల్లో న్యూస్ ప్లాట్‌ఫామ్



**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే ఆయన మీడియా రంగంలోకి అడుగుపెడుతున్నట్లు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా ప్రకటించి తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఓ డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించబోతున్నట్లుగా ఆయన వెల్లడించారు. అయితే, ఈ ప్లాట్‌ఫామ్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశాన్ని వివరిస్తూ విజయసాయి రెడ్డి తన ట్వీట్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. తెలుగుతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా హిందీ, ఇంగ్లీష్ భాషల్లోనూ వార్తా కథనాలను అందించనున్నట్లుగా తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్ ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయదని, పూర్తి నిష్పాక్షికంగా, కేవలం సత్యం వైపు మాత్రమే నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మహిళలు, యువత, రైతులు, కార్మికులు, అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

త్వరలో శాటిలైట్ న్యూస్ ఛానల్..!

డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్ విజయవంతమైన తర్వాత, అదే విలువలతో ఒక తెలుగు శాటిలైట్ న్యూస్ ఛానల్ ను కూడా ప్రారంభించాలన్నది తమ ప్రణాళిక అని విజయసాయి రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం డిజిటల్ వేదికకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని, దీని పేరును త్వరలోనే వెల్లడిస్తానని ఆయన తెలిపారు. అయితే, విజయసాయి రెడ్డి లాంటి సీనియర్ నేత సొంతంగా ఓ మీడియా సంస్థను ప్రారంభిస్తుండటం ఇప్పుడు రెండు తెలుగు స్టేట్స్ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

# కస్టడీ నుంచి పారిపోయేందుకు యత్నం..

## ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పులు



**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** కడప జిల్లాలోని ఖాజీపేటలో యువతిని గొంతుకోసి అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు శనివారం తెల్లవారుజామున విచారణ నిమిత్తం మైదుకూరు నుంచి తరలిస్తుండగా బసాపురం చెక్‌పోస్ట్ వద్ద ఇద్దరు కానిస్టేబుళ్లను గాయపరిచి కస్టడీ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. పోలీసులు వార్నింగ్ ఇచ్చినా నిందితుడు లొంగిపోకపోవడంతో, పోలీసులు అనివార్యంగా మూడు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నిందితుడు వెంకటేశ్ మోకాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

కాగా, ప్రేమ పేరుతో వేధిస్తూ, కాదన్న కోపంతో ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న ఈ ప్రేమోన్మాది చర్యపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్న తరుణంలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# మే మొదటి వారంలోనే 10వ తరగతి ఫలితాలు!

**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** 10వ తరగతి విద్యార్థుల నిరీక్షణకు తెరపడనుంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టెన్త్ వార్షిక పరీక్షల తుది ఫలితాలను మే మొదటి వారంలో విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తున్నది. ఈనెల 16వ తేదీతో ఎగ్జామ్స్ ముగియనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,676 పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే పూర్తిస్థాయిలో మూల్యాంకన ప్రక్రియపై దృష్టి సారించాలని అధికారులు నిర్ణయించారు. ఈ ఏడాది ఫలితాలను వీలైనంత త్వరగా వెల్లడించాలనే సంకల్పంతో విద్యాశాఖ ముందస్తు వ్యూహరచన చేసింది. అందులో భాగంగానే ఏప్రిల్ 3వ తేదీ నుంచే సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను ప్రారంభించారు. ప్రధాన భాషలు, గణితం వంటి పేపర్ల మూల్యాంకనం కొనసాగుతున్నది. కాగా, సైన్స్, సోషల్ స్టడీస్ పేపర్లను రెండో విడత వాల్యూయేషన్ చేయనున్నారు. అంటే ఆయా సబ్జెక్టుల పరీక్షలు పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను దిద్దనున్నారు. ఈ క్రమంలో ఈనెల 23లోగా మూల్యాంకన ప్రక్రియను పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇది పూర్తయిన వెంటనే మార్కుల నమోదు ప్రక్రియను చేపట్టనున్నారు.

# టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్..


## మాజీ మంత్రి ఇంట్లో ఈడీ రెయిడ్స్




**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. శనివారం ఉదయం మాజీ విద్యాశాఖ మంత్రి, సస్పెండ్ అయిన టీఎంసీ నేత పార్థా ఛటర్జీ నివాసంతో పాటు పలువురి నివాసాలపై ఈడీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. అయితే, టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని ఈడీ అధికారులు పార్థా ఛటర్జీకి మూడుసార్లు నోటీసులు జారీ చేశారు. అయితే, అనారోగ్య కారణాలు చూపుతూ ఆయన విచారణకు హాజరు కాలేదు. దీంతో ఇవాళ ఉదయం కోల్‌కతాలోని ఆయన 'నకతలా' నివాసానికి ఈడీ బృందం చేరుకుంది. భారీగా కేంద్ర బలగాల మోహరింపు మధ్య ఈ సోదాలు కొనసాగుతున్నాయి.

పార్థా ఛటర్జీ నివాసంతో పాటు, ఈ కేసులో మధ్యవర్తిగా ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం జైల్లో ఉన్న ప్రసన్న కుమార్ రాయ్ నివాసంలో కూడా ఈడీ సోదాలు చేపట్టింది. ఇక పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు (2026) సమీపిస్తున్న తరుణంలో ఈ దాడులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 2022లో ఈ కుంభకోణంలో అరెస్ట్ అయిన పార్థా ఛటర్జీ, ఇటీవల సుప్రీంకోర్టు నుంచి షరతులతో కూడిన బెయిల్ పొంది జైలు నుంచి విడుదలయ్యారు. అయితే, ప్రైమరీ టీచర్ల నియామకం, గ్రూప్–సీ, డీ స్టాఫ్ రిక్రూట్‌మెంట్లలో అక్రమాలకు సంబంధించి విచారణ ఇంకా కొనసాగుతోంది. 2022లో ఈడీ సోదాల్లో పార్థా ఛటర్జీ సన్నిహితురాలు అర్పితా ముఖర్జీ నివాసంలో రూ.50 కోట్లకు పైగా నగదు, భారీగా బంగారం లభించడం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కుంభకోణం కారణంగా దాదాపు 26 వేల మంది ఉద్యోగాలను సుప్రీంకోర్టు రద్దు చేయడం అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

# మహారాష్ట్రలో భూకంపం.. హింగోలిలో 4.7 తీవ్రతతో ప్రకంపణలు




**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో శనివారం ఉదయం భూకంపం సంభవించి నట్లు తెలుస్తోంది. హింగోలి జిల్లాను కేంద్రంగా చేసుకుని వచ్చిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.7గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది.శనివారం ఉదయం సుమారు 8:45 గంటల సమయంలో భూమి కంపించడంతో జనం భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో ఈ ప్రకంపనలు మొదలయ్యాయని అధికారులు తెలిపారు.


హింగోలితో పాటు పొరుగున ఉన్న నాందేడ్, పర్భానీ, వాషిమ్, ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో కూడా భూకంప ప్రకంపనలు స్పష్టంగా కనిపించాయి. నాందేడ్ నగరంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించిందని, ఇళ్లలోని సామాన్లు కిందపడ్డాయని స్థానికులు తెలిపారు. అయితే, ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు నివేదికలు అందలేదని అధికారులు ధ్రువీకరించారు. గత ఏడాది జూలైలో కూడా ఇదే ప్రాంతంలో 4.5 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత భవనాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

# కృష్ణ ఎక్స్‌ప్రెస్ బోగీలో పొగలు..ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం

**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆదిలాబాద్ నుంచి తిరుపతి వైపు వెళ్తున్న కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలులో పెను ప్రమాదం తప్పింది. రన్నింగ్‌లో ఓ బోగి కింద నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు రావడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ట్రైన్ నెల్లూరు సిటీకి చేరుకుంటున్న తరుణంలో లోకో పైలట్ అప్రమత్తమయ్యారు. రైలులో మంటలు చెలరేగుతున్నాయనే భయంతో ప్రయాణికులు చైన్ లాగి రైలును అక్కడికక్కడే నిలిపివేశారు. భయాందోళనతో ప్రయాణికులు రైలు దిగి పరుగులు తీశారు. లోకో పైలట్ సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే సాంకేతిక సిబ్బంది బోగీని పరిశీలించి బ్రేక్ షూలు జామ్ కావడం వల్ల రాపిడి జరిగి పొగలు వచ్చాయని తేల్చారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత ట్రైన్ గమ్య స్థానానికి యథావిధిగా కదిలింది.

# ఏకాంతంగా ఉన్న జంటలే టార్గెట్..

## వీడియోలతో ఏఎస్ఐ అరాచకాలు..!



**న్యూస్ డెస్క్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే కీచకులుగా మారితే ఇక సామాన్యులకు దిక్కెవరు?. అచ్చం ఇలాంటి ఘటనే ఏపీలో కలకలం రేపుతోంది. ఏకాంతంగా ఉన్న ప్రేమికుల జంటలను ఫోన్‌లో వీడియోలు తీసి వాటిని చూపించి బెదిరించడంతో పాటు తన కోరికలు తీర్చాలని వేధిస్తున్న ఓ ఏఎస్సై నిర్వాకం బట్టబయలైంది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పోలీసులే సాగిస్తున్న ఈ తతంగం ఇప్పుడు ఎస్పీ వరకు చేరడంతో దీనిపై పోలీస్ శాఖ విచారణకు ఆదేశించింది.

డబ్బుతో ఆగని దాహం.. కోరిక తీర్చాలంటూ..

మాచర్ల నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలకు, ప్రశాంతంగా ఉండే ప్రదేశాలకు కళాశాల విద్యార్థులు, ప్రేమికులు వస్తుంటారు. దీనినే ఆ ఏఎస్సై తన సంపాదన మార్గంగా మార్చుకున్నాడు. ఇక్కడికి వచ్చిన యువతీ యువకులు ఎవరైనా ఏకాంతంగా ఉన్నట్లు గమనిస్తే వారిని సదరు ఏఎస్సై వీడియోలు తీయించి, స్టేషన్?కు పదండంటూ బెదిరింపులకు పాల్పడి నగదు వసూలు చేస్తున్నాడు. అంతటితో ఆగకుండా తన కోరిక తీర్చాలంటూ యువతులను బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఇలా జంటల వీడియోలను రికార్డు చేసేందుకు ఏకంగా జమ్మలమడుకకు చెందిన ఓ ఆటో డ్రైవర్‌ను తన ఏజెంట్‌గా నియమించుకుని ఈ దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఆ వ్యాపారి వీడియోతో గుట్టు రట్టు: ఇటీవల మాచర్లలో ఓ వ్యాపారి ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో తీసి వారిని బెదిరించి పలు దఫాలుగా లక్షల రూపాయలు వసూలు చేశారు. ఇదే స్టేషన్ లో పని?చేస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ సైతం ఇదే దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. మాచర్ల వ్యాపారి ఘటనతో ఇక్కడి పోలీసులు సాగిస్తున్న ఈ గలీజ్ దందా బయటపడినట్లు టాక్ వినిపిస్తోంది. పోలీసుల వసూళ్ల పర్వానికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం కాస్త జిల్లా ఎస్పీ దృష్టికి చేరింది. దీనిపై జిల్లా ఎస్పీ బి.కృష్ణారావును మాట్లాడుతూ.. వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న విషయమై తమకు సమాచారం అందిందన్నారు. దీనిపై విచారించి తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం ఈ ఘటన మాచర్ల పరిసర ప్రాంతాల్లో సంచలనంగా మారింది. ఆత్మాభిమానం దెబ్బతింటుందనే భయంతో బయటకు చెప్పలేక ఎంతో మంది బాధితులు కుమిలిపోతున్నారని, సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లా సైన్స్ మ్యూజియం కు ఎంపికైన త్రివేణి ప్రాజెక్ట్ ను అభినందించిన డిఈఓ



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాల కి సంబంధించిన సైన్స్ ప్రాజెక్ట్ జిల్లా సైన్స్ సెంటర్లో ఇవాళ ప్రదర్శించడం జరిగింది. ఈరోజు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు , అదనపు కలెక్టర్ శ్రీజ గారు,అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని గార్ల చేతుల మీదుగా ప్రారంభించబడిన సైన్స్ మ్యూజియం లో త్రివేణి ప్రాజెక్టు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రాజెక్టు గతంలో స్టేట్ ప్రాజెక్టు కి ఎంపిక అయినట్లుగా గైడ్ టీచర్ తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా పంట వ్యర్ధాల ద్వారా ఉత్పత్తి అయ్యే రసాయనాలని ఉపయోగించి ఫార్మా రంగానికి సంబంధించిన ఉత్పత్తులను తయారుచేసి కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని తెలియజేసే ఈ ప్రాజెక్టును అత్యంత ఉత్సాహంగా తిలకించిన జిల్లా విద్యాశాఖ అధికారి గారు సంబంధిత గైడ్ టీచర్ సుధాకర్ ను , విద్యార్థి హరిచరణ్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థిని విద్యార్థులను మరియు గైడ్ టీచర్ ను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మరియు సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ అభినందించడం జరిగింది. అలాగే తమ పాఠశాల ప్రాజెక్టును సైన్స్ మ్యూజియంలో ప్రదర్శించినందుకు డీఈవో గారికి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

# అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు

## మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం

## పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు. ఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు సన్మానం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా బిసి అభివృద్ధి అధికారి శ్రీమతి జి. జ్యోతి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, రుక్మరావు దళితరత్న అవార్డు పొందటం మనందరికీ గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యార్థుల చదువుపట్ల వారి బాగోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అందరు కూడా మంచి పేరు సంపాదించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు, టీఎస్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, టౌన్ సభ్యుడు కె. పవన్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేసమ్మ, వెంగళరావు, ఎస్సీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల, ఎం.డి. రహీమొద్దిన్, బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎం. చంద్రశేఖర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, కె. నరేందర్ రెడ్డి, ఆర్. నాగరాజు, క్లాస్–IV కార్యదర్శి వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగులు రాకేష్, ఎం.డి. ఫాతిమా, ఆర్. రామదేవి, ఎం. విజయలక్ష్మి, టి. వెంకటేశ్వర్లు, ఎస్. రవి కిరణ్, రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, బిసి వెల్ఫేర్ ఉద్యోగులు రాజిత, శారద, శ్రావంతి, ఎల్. వెంకటేశ్వర్లు, హరీష్, మైనారిటీ ఉద్యోగులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా యలమందల జగదీష్

## 20 మంది నిరుపేదలకు కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకుల, 25కేజీల బియ్యం పంపిణీ

## పలుచోట్ల ఘనంగా యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు








**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఆపదలో ఉన్న 20 నిరుపేద కుటుంబాల వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం పంపిణీ చేసి ఆ కుటుంబాలకు వెన్నుదన్నుగా ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం నగర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర ప్రెసిడెంట్ గా యలమందల జగదీష్ నిలిచారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన పేద ప్రజలకు సహాయం చేయడం తన బాధ్యతగా యలమందల జగదీష్ నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత్వమని, మానవసేవే.. మాధవసేవ అన్నారు. ఈ సందర్భంగా కైకొండాయిగూడెం పేద ప్రజలు మాట్లాడుతూ.. వేసవికాలం కావడం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కులాలకతీతంగా మా పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం అందజేసి మా కుటుంబాలకు పెద్దన్నగా జగదీష్ అన్న నిలిచాడని ఆయన చేసిన మేలు మరచిపోమని, ఏదో ఒక రకంగా ఆయన రుణాన్ని తీర్చుకుంటామని కుటుంబ సభ్యుల సాక్షిగా హామీ ఇచ్చారు. మా కడుపులు నింపి మమ్ములను ఆదుకున్న జగదీష్ అన్న నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు దీవించారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, జగదీష్ అన్న యువసేన (వైజెఎస్), స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని బొకేలు, శాలువలతో జగదీష్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టుల మధ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో, దొడ్డి కొమరయ్య సినిమా కార్యాలయంలో, ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో, విద్యానగర్ కాలనీలో యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కైకొండాయిగూడెం గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు, స్నేహితులు, నాయి బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర జ్ఞానమే సమస్యలకు పరిష్కారం




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అక్షరమే ఆయుధం అని నమ్మి ఆచరించి చూపిన గొప్ప దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలేని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వేణు అన్నారు . స్థానిక పెన్షనర్స్ భవన్లో జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన పూలే జయంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకపోవడమే సామాజిక చైతన్యాన్ని కలిగించి తను ఆచరించి తనతో పాటు సావిత్రిబాయి పూలే ను దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారుచేసిన గొప్ప సామాజికవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. సమావేశంలో ముందుగా పూలే చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచందర్రావు ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ కార్యదర్శిలు టీ జనార్దన్ ఖాజా మొయినుద్దీన్ నగర శాఖ నాయకులు జి ఆదినారాయణ రాధాకృష్ణ కృష్ణారావు వెంకటేశ్వర్లు ఆంజనేయులు రమణ యాదవ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత పూలే

## ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య జ్యోతి రావుపూలే కు ఘన నివాళులు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** అణచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా గొంతెత్తి వెలుగు చూపిన మహాత్మా జ్యోతి రావు పూలే కోట్లాదిమంది బడుగు బలహీనవర్గాలకు ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పేర్కొన్నారు. శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కృషిభవన్ లో ఘనంగా జరిగింది. కులవివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుడు, 1848లోనే బాలికల విద్యకై ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు జ్యోతి రావుపూలే, వారి ఆశయాలు స్ఫూర్తి గా సమాజం ముందడుగు వేయాలని అదే ఆ మహనీయునికి నిజమైన నివాళి అవుతుందని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు. ముందుగా పూలే చిత్రపటానికి ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ పూలమాల వేయగా, పెద్ద సంఖ్యలో హాజరైన పెన్షనర్లు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బెల్లంరాధాకృష్ణమూర్తి, కనపర్తి నాగప్రసాద్, యండిహుస్సన్, చాపలమడుగు సుధాకర్,జిల్లానాయకులు వీరభద్రరావు, అబ్రహం, శ్రీనివాస్,ప్రసాద్, నాగేశ్వరావు, సీనియర్ పెన్షనర్, విశ్రాంత మండల విద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల విద్యాప్రదాత, సంఘసంస్కర్త


## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## టీజీవో అసోసియేషన్ ఖమ్మం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బహుజనులకు ఆశాజ్యోతి, విద్యాప్రదాత, మహాత్మా జ్యోతిరావు పూలే గారి 119 వ జయంతిని పురస్కరించుకొని ఈ రోజున టీజీవో భవనం నందు జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్రీ కొండపల్లి శేషు ప్రసాద్ ఆధ్వర్యంలో పూలే గారి చిత్రపటానికీ పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ, భారతదేశంలో మహిళలకు విద్య కావాలని కోరుచు అలాగే కుల నిర్మూలన కొరకు ఎన్నో ప్రయత్నాలు చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త. మహారాష్ట్రకు చెందిన ఆయన, భార్య శ్రీమతి సావిత్రిబాయి పూలే కూడా కలిసి బాలికలకు కూడా విద్య ఉంటేనే వారు అన్ని రంగాలలో ముందుకు పోతారని, మహిళ కోసం మొదటి సారిగా పాఠశాలను స్థాపించి.'సత్యశోధక్ సమాజ్' ఏర్పాటు చేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారని వారి వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీవో కార్యవర్గ సభ్యులు హరీష్, మేకల గోపాలకృష్ణ, ఎన్ శ్రీనివాసరావు భాస్కర్ భగవాన్ నాయక్ తాజుద్దీన్, ఫణి కుమార్, అంతోటి తిరుపతిరావు, క్రిష్ణ కిరీటి, తదితరులు హాజరై పూలే గారి చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది.

# డీసీసీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిభా పూలే 199 వ జయంతి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మహాత్మా జ్యోతిభా పూలే 199 వ జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ ఘన నివాళు లు అరినచినారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు స్వర్గీయ మహాత్మా జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం ఆర్ అండ్ గెస్ట్ హౌస్ దగ్గర గల జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిభా పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధారణకు కృషి సల్పారని, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్(సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, సామాజిక సస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తి అని, జ్యోతి రావు పూలే తన సహచరి సావిత్రిబాయితో కలిసి మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని, జ్యోతి రావు పూలే భారత ప్రథమ సామాజికవేత్త, సమన్యాయ శోధకుడు అని కొనియాడారు అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలన, వితంతు పునర్వివాహాలు, బానిసత్వం నుంచి ప్రజలను చైతన్య వంతులను చేశారని, జ్ఞాన సంపదను అందరికీ అందటానికి వారు కృషి సల్పారని, వెనుకబడిన వర్గాల ప్రజలకు, మహిళల అభ్యున్నతికి కృషి సల్పారని అన్నారు. మనం అందరం వారి ఆశయాలను ఆచరించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారి అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్, రాకేష్ , గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, సంపటం నరసింహారావు, కలిమేల భద్రం, పత్తికొండ శ్రీనివాస్, వెంకట్రావు నాయక్, రజీ, వేల్పుల మురలి , బండి నాగేశ్వరరావు, అల్లే సాయి కిరణ్, జహీర్ భాయ్, ఫరీద్ ఖాద్రి, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, యశ్వంత్,పర్వత శ్రీనివాస్, తలారి నాగభూషణం, సముద్రాల శ్రీనివాస్, శ్రీలత, దామా స్వరూప, బలుసు లక్ష్మీ, వీరంశెట్టి సీతారాములు, సుకన్య, ఉమాదేవి, రమాదేవి, దుర్గారావు, బూర్ల లక్ష్మీనారాయణ, హరికిషన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి ఆహ్వానం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో ఈ నెల 23వ తేదీ ఉదయం 10.53 గంటలకు విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మూర్తి, శ్రీ సీతాదేవి, శ్రీ లక్ష్మణమూర్తి, శ్రీ దశాంజనేయ స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాల యంత్ర శిలాధ్వజం మరియు ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ మహోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని ఆహ్వానిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, మందడపు శ్రీనివాస్ కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మంత్రి క్యాంపు కార్యాలయ బాధ్యులు తుంబూరి దయాకరెడ్డి ని కూడా కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. గ్రామ ప్రజలు, భక్తులు భారీగా పాల్గొని ఈ ఆధ్యాత్మిక వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా, భక్తులలో భక్తి భావాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# పగడాలనాగరాజు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీ సర్కిల్ నందు ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు అనంతరం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని అన్నారు. సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో బీసీ వర్గాల నాయకులను అవమానించే విధంగా వ్యవహరించడం చాలా దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఉదయం 9:00 గంటలకు కార్యక్రమం అని చెప్పి బీసీ వర్గాల ప్రతినిధులను పిలిపించి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలస్యంగా వచ్చి కనీసం జ్యోతి ప్రజ్వలన కూడా చేయకుండా, వేదికపై ఉన్న బీసీ నాయకులను పట్టించు కోకుండా వెళ్లిపోవడం అవమానకరమని అన్నారు. అంతేకాకుండా కె. చంద్రశేఖర్ రావు గారి ప్రభుత్వంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో బీసీల అభివృద్ధి కోసం బీసీ భవన్‌కు స్థలం, నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే అని చెప్పారు. కానీ ప్రస్తుతం ఆ భవనాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని, వెంటనే బీసీ భవన్ పనులు పూర్తి చేసి, బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే బలహీన వర్గాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు మేకల సుగుణ రావు, మాజీ జడ్పీటీసీ రాంబాబు, నగర ప్రచార కార్యదర్శి షేక్. షకినా, BRTU జిల్లా అధ్యక్షులు పాష, గొల్లపూడి రాంప్రసాద్, పొదిల నాగరాజు, చెన్నబోయిన ఉదయ్ , సత్తార్, కోడిరెక్కల



ఫ్రాన్సిస్, షేక్. ఉస్మాన్, రఫి, తోడేటి లింగరాజు, దడవాయి సఘం మోటే కుమార్, పిడతల రాంమూర్తి,చిలుముల కోటి పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం



**ధర్మసాగర్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలోని ఐదవనెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్ట.రేణుక,కుమార్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సర్పంచ్ పుట్ట రేణుక మాట్లాడుతూ,అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి సంప్రదాయ కార్యక్రమాలు చిన్నారుల జీవితంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు.అన్నప్రాసన ద్వారా శిశువుకు ఆహార జీవనానికి శ్రీకారం చుడుతారని,అక్షరాభ్యాసం ద్వారా విద్యారంభానికి పునాది పడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారుఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది,,తల్లులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బహుజనుల స్ఫూర్తి ప్రదాత జ్యోతిబాపూలే





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సమస్త బహుజనుల స్ఫూర్తి ప్రదాత జ్యోతిబాపూలే అని ప్రముఖ హృద్రోగ నిపుణులు గోపీనాథ్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, సంఘం సలహాదారులు ఎస్కే. నజీమా లు కొనియాడారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యదర్శి స్పందన అధ్యక్షతన సంఘం కార్యాలయం ప్రాంగణంలో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్ తొలుత మాట్లాడుతూ ఆనాటి కాలమాన పరిస్థితుల నేపథ్యంలో సామాజిక న్యాయ లక్ష్యంగా మహాత్మా పూలే బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేయడంతో పాటు తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి మాట్లాడుతూ సమాజంలో అత్యధిక భాగంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీల అభివృద్ధి , అభ్యున్నతి కోసం ఉద్యమించిన మహాత్మ పూలే సామాజిక న్యాయం, సాధికారతకు చదువు అవశ్యకతను గుర్తించి , అందుకు విద్య అవసరమని పలు పాఠశాలలు ఏర్పాటుచేసి విద్యా దానం చేశారని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే తో పాటు ఆయన సతీమణి సావిత్రిబాయి ఈ యజ్ఞంలో పాలుపంచుకొని చేసిన కృషి ఎనలేని దని కొనియాడారు. వారి ఆశయ సాధనకు అంకితభావం తో మనమంతా ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సంఘం సలహాదారు లు ఎస్కే నజీమా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే మనకు స్ఫూర్తి ప్రదాతలని వారి ఆశయ సాధనకు మరోసారి పున రంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు రాజ్యాంగ పీటికను చదివి, ప్రతిజ్ఞను నిర్వహించి, రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు బి జ్యోతి, సహాయ కార్యదర్శి నల్ల నాగమణి , గౌరవ అధ్యక్షురాలు కే. లక్ష్మి , నాయకులు రేణుక, సరోజిని, షరీఫా బేగం, సుభద్ర, నాగేంద్ర, జ్యోతి, లక్ష్మి, త్రివేణి, లలిత, సరిత, కవిత, కల్పన, శ్రీదేవి, ఉష, లత, సుధ, కోమలి, భవాని, సంధ్య, సుజాత, స్వాతి , చందు, బహుజన చేసిన నాయకులు దాసరి శ్రీనివాస్, శ్రీనివాసచారి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, హరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం



**ధర్మసాగర్, 11 ఏప్రిల్ (కెరటం న్యూస్):** హనుమకొండజిల్లా,ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ,మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా పాల్గొని, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గంగారపు శ్రీనివాస్ మాట్లాడుతూ,మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్యా వికాసానికి అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని, సమసమాజ స్థాపనలో,ఆయన భవితరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలిపారు.కుల,వివక్ష నిర్మూలనకోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత సంస్కర్తగా ఆయనను గుర్తు చేశారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం,సమాన హక్కులు కలిగిన సమాజ నిర్మాణంకోసం కృషిచేయడం మనఅందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాచర్ల రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుగుర్రపు ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు నిమ్మ సుదర్శన్ రెడ్డి,బీజేపీ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల బాబు,వీహెచ్ పీఎస్ మండల అధ్యక్షులు, సింగారపు పవన్ మాదిగ,ఎమ్మా ర్పీఎస్ మండలఉపాధ్యక్షులు చిలుక రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి కొట్టే శివ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్ట దేవరాజ్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మండలనాయకులు రిపికా మహేష్,మల్లేపల్లి అనిల్,బొక్క రమేష్,కొట్టె విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆబ్కారీ శాఖ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

## పూర్తి స్థాయి విచారణకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి

## డీసీ సోమిరెడ్డిని అకారణంగా దూషించిన ఘటన హేయమైన చర్య

## టీజీఈ జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** నిజామాబాద్ డివిజన్ ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డిని అకారణంగా ఆ శాఖ కమిషనర్ దూషించడాన్ని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఓడనాల రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు. తోటి అధికారి అని కూడా చూడకుండా పరుష పదజాలంతో దూషించి, అవమాన పర్చిన ఆబ్కారీ శాఖ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ డివిజన్ ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి గారిని శుక్రవారం అదే శాఖ కమిషనర్ తోటి అధికారుల, సిబ్బంది ముందు పరుషపదజాలంతో దూషించడంతో పాటు తీవ్రంగా అవమానపర్చారని ఆరోపించారు. కమిషనర్ దూషణలతోనే సోమిరెడ్డి తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయి ఆస్పత్రి పాలయ్యారన్నారు. 30 ఏళ్లుగా ఆబ్కారీ శాఖకు సేవలందిస్తున్న ఉత్తమ అధికారి సోమిరెడ్డిని కమిషనర్ అకారణంగా దూషించడం చాలా బాధకరంగా ఉందన్నారు. అన్ పార్లమెంటరీ భాషతో తోటి అధికారుల, సిబ్బంది ముందు పరుష పదజాలంతో దూషించాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఉద్యోగులను దూషిస్తూ, వారి జీవితాలతో ఆడుకునే హక్కు ఏ ఒక పై అధికారికి లేదని స్పష్టం చేశారు. సోమిరెడ్డి చేయని తప్పుకి " వెధవ , ఇడియట్" అంటూ ఉన్నత స్థాయిలో ఉన్న కమిషనర్ మాట్లాడే అధికారం ఎక్కడదని ప్రశ్నించారు. కింది స్థాయిలో అధికారులు, సిబ్బంది ఏదైనా తప్పు చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకునే అధికారం ప్రతి అధికారికి ఉంటుందని గుర్తు చేశారు. కానీ, నోరు పడేసుకోని ఉద్యోగులను అవమానపరుస్తూ, భయబ్రాంతులకు గురి చేసే పద్ధతి మంచిది కాదన్నారు. ఉద్యోగులను దూషిస్తూ, అవమానపరుస్తున్న ఆబ్కారీ శాఖ కమిషనర్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖ తక్షణమే స్పందించాలన్నారు. నిజామాబాద్ ఘటనపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆబ్కారీ కమిషనర్‌ను ఆ శాఖ నుంచి తప్పించాలన్నారు. దీంతో విచారణ పారదర్శకంగా



సాగుతుందన్నారు. ఇదే విషయమై త్వరలోనే తెలంగాణ ఉద్యోగుల జేఏసీగా సీఎం రేవంత్‌రెడ్డి గారిని, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుగారిని, సీఎస్ గారిని కూడా కలువనున్నట్టుగా చెప్పారు. ఆబ్కారి శాఖ కమిషనర్ తీరుపై మాట్లాడటంతో పాటు చర్యలకు కూడా డిమాండ్ చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా ఉండాలనే విషయాన్ని కూడా ప్రభుత్వ పెద్దలను కోరనున్నట్టుగా తెలిపారు.